

ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్న.. ప్రిన్స్ మహేష్ సోదరి

ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
సోమవారం 17 నవంబర్ 2025
పేజీలు : 10




మిగతా 2లో

బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో

# 42% అమలు చేయాలి



# కళ్యాణం సామూహిక.. వివాహాల రమణీయం

**65 జంటలు ఒకటైన వేల**

మిగతా 2లో

**ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు**

**సామూహిక వివాహాలు జరిపించిన అప్ప శివకు అభినందనలు**



## చిన్నంబావి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**చిన్నంబావి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి) : రిపోర్టర్** చిన్నంబావి మండల పరిధిలోని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన ఆ కష్టంలో వారికి తోడుగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన చిన్నంబావి మండల పరిధిలోని పలు గ్రామాలను సందర్శించి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. గడ్డ బసాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వారి ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. తదుపరి బెక్కెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విష్ణుని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తాననిమరోసారి స్పష్టం చేశారు.

## కళ్యాణం సామూహిక.. వివాహాల రమణీయం

**నాగర్ కర్నూల్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలో మున్సిపల్ కౌన్సిలర్ అప్ప శివ ఆధ్వర్యంలో 65 జంటలకు సామూహిక వివాహాలు వేద మంత్రాల మధ్య రమనీయంగా కమనీయంగా ఆదివారం జరిపించారు. ఈ సామూహిక వివాహాలకు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 65 జంటలకు సొంత ఖర్చుతో.. బంగారం మెట్టలు ఇచ్చి పట్టు వస్త్రాలతో పాటు సామాన్లు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాధవరెడ్డి,మార్కెట్ చైర్మన్ అంతటి శివ,మాజీ మున్సిపల్ చైర్మన్ కే తులసీరామ్, అచ్చంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, సామూహిక వివాహాల దాత అప్ప శివ కుటుంబ సభ్యులు, రాంబాబు నాయక్, పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్న.. ప్రిన్స్ మహేష్ సోదరి

**అచ్చంపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా రంగాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బా సిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాన్ని సినీ హీరో మహేష్ బాబు సోదరి ఆలయం వద్ద దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. మహేష్ బాబు సోదరి వెంట కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దట్టమైన అడవుల్లో ఉమామహేశ్వర క్షేత్రం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నదని ఆమె ప్రశంసించారు

## బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో

# 42 శాతం అమలు చేయాలి

### రిజర్వేషన్లు ఎవరి బిక్ష కాదు బీసీల జన్మ హక్కు...

### బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ పరంగా కల్పించాలి...

### బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ...

### కల్వకుర్తిలో పెద్దఎత్తున బీసీల న్యాయ సాధన దీక్ష...

కల్వకుర్తి నవంబర్ 15( ప్రజా జ్యోతి ): బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ,బీసీ సంక్షేమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ ప్రజాపతి, లు బీసీల న్యాయ సాధన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీల న్యాయ సాధన దీక్షకు కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్,బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,కల్వకుర్తి బీసీ సంఘాల జేఏసీ నాయకులు సదానందంగౌడ్, మేకల రాజేందర్,లతో పాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు,వివిధ కళాశాలల విద్యార్థులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు పార్టీ పరంగా కాకుండా రాజ్యాంగ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎవరి బిక్ష కాదని అది బీసీల జన్మహక్కు అని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న 42 శాతం బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలని అన్నారు. న్యాయబద్ధంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బీసీ సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చుక్కాపురం అనిల్,బీసీ విద్యార్థి సంఘం కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు రాజు,నాయకులు గడ్డమీద వెంకటయ్య,దారమోని గణేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ తనిఖీ




### వెన్నచేడ్ ఎస్సీ బాలుర వసతి గృహంలో పరిశుభ్రతపై అదనపు కలెక్టర్ ఆదేశాలు

మహబూబ్ నగర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామం, హన్వాడ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఆలస్యాలు ఎదురుకాకుండా కొనుగోళ్లు వేగవంతంగా మరియు పారదర్శకంగా నిర్వహించాలని కేంద్రాల నిర్వాహకులకు ఆయన సూచించారు. ధాన్యాన్ని సరిగా అరబెట్టి తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా ఆదేశించారు.

తరువాత ఆయన గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహంను పరిశీలించారు. వంట గది, భోజనశాల, విద్యార్థుల గదుల పరిశుభ్రతను పరీక్షించిన అదనపు కలెక్టర్, పరిశుభ్రతలో లోపాలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడిన ఆయన, చదువుపై అశ్రద్ధ వహించకుండా క్రమశిక్షణతో ముందుకు సాగితేనే జీవితంలో ఉన్నత స్థానాలు సాధించగలరని సూచించారు. అధికారులతో మాట్లాడుతూ, వసతి గృహం పరిసరాల పరిశుభ్రత, ఆహార నాణ్యతపై క్రమానుగత పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన తెలిపారు.




## బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్

**కల్వకుర్తి,నవంబర్ 16(ప్రజా జ్యోతి):** బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం కల్వకుర్తి పట్టణంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ సంఘాల నాయకులు కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌక్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీసీ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం పునరా లోచించాలని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషనలను కచ్చితంగా అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమం కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కురిమిద్ద మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్,బీసీ సంఘాల జేఏసీ నాయకులు సదానందంగౌడ్,మేకల రాజేందర్,కృష్ణగౌడ్,గన్నోజు బాబిదేవ్, భానుచందర్, రమేష్ చారి,కరెంటు రాజన్న, సురేందర్ గౌడ్, సురేష్ గౌడ్, సుధాకర్, సురేష్,తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తాం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### ఎంబీబీఎస్ సీటు సాధించిన రాజేశ్వరికి 25 వేల రూపాయల విద్యానిధి చెక్కు అందజేత



**మహబూబ్ నగర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పేద విద్యార్థుల విద్యా ప్రగతికి అండగా నిలుస్తూ, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యా సహాయార్థం 25,000 రూపాయల చెక్కును అందజేశారు. మహబూబ్‌నగర్ మండల పరిధిలోని మంచన్‌పల్లి తండా కు చెందిన కడావత్ రాజేశ్వరి తండ్రి కడావత్ వాస్య నాయక్ కు చెవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన నేపథ్యంలో ఈ చెక్కును ఎమ్మెల్యే స్వహస్తాలతో అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ప్రతిభావంతుల చదువు ఎప్పుడూ మధ్యలో ఆగిపోకుండా చూడటం ప్రజాప్రతినిధులుగా మేము తీసుకునే బాధ్యత" అని పేర్కొన్నారు.

రాజేశ్వరి మంచి విజయాలు సాధించి, భవిష్యత్తులో పేదలకు మరియు ఆపన్నహస్తం కోరువారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ పోలీసింగ్‌లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**- 17 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక కారు స్వాధీనం ట్రాఫిక్, సైబర్ నేరాలపై అవగాహన**



**మహబూబ్ నగర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంబేద్కర్ నగర్, జగ్జీవన్ రామ్ నగర్ ప్రాంతాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉదయం విస్తృత కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 150 ఇళ్లను తనిఖీ చేశారు.

తనిఖీల్లో పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక కారు గుర్తించి స్టేషన్‌కు తరలించగా, సంబంధించిన యజమానులకు పత్రాలు సమర్పించి వాహనాలు తీసుకెళ్లాలని సూచించారు.

డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం, నేరాలను అరికట్టడం, శాంతి భద్రతలు కాపాడడం పోలీసుల ప్రధాన ధ్యేయమని అన్నారు. వాహనదారులు ఆర్.సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. వాహనదారులకు డీఎస్పీ పలు సూచనలు చేశారు. 1. వాహనాలను నెమ్మదిగా నడపండి. 2. హెల్మెట్/సీటుబెల్ట్ తప్పనిసరిగా వాడండి. 3. మద్యం సేవించి వాహనం నడపవద్దు. 4. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించండి. 5 . ఆర్.సీ, ఇన్సూరెన్స్, డి.ఎల్ వంటి పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.

**సైబర్ నేరాల నివారణ సూచనలు**

1. తెలియని లింకులు, ఓటిపి లు, క్యూ ఆర్ కోడ్ లు పంచుకోవద్దు.

2. బ్యాంక్/యుపిఐ/కార్డ్ వివరాలు ఫోన్‌లో చెప్పవద్దు. 3. ఆన్‌లైన్ లక్కీ డ్రా, జాబ్ ఆఫర్, గిఫ్ట్ మోసాలను నమ్మవద్దు. 4. వ్యక్తిగత వివరాలు సోషల్ మీడియాలో పంచుకోవద్దు.

5. మోసం జరిగితే వెంటనే 1930 కు కాల్ చేయండి లేదా cybercrime.gov.in% లో ఫిర్యాదు చేయాలి.

**దొంగతనాల నివారణ సూచనలు**

1. ఇళ్లను వదిలి బయటకు వెళ్లేటప్పుడు తలుపులు, కిటికీలు పూర్తిగా తాళం వేయండి. 2. ఇళ్ల చుట్టూ వెలుగులు, సిసి టీవీ, అలారం వ్యవస్థలు ఏర్పాటు చేయండి. 3. రాత్రివేళ ప్రమాదకర ప్రదేశాల్లో ఒంటరిగా తిరగవద్దు. 4. విలువైన వస్తువులను బైక్/కారులో బయట కనిపించే లా ఉంచవద్దు. 5. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే 100 కు సమాచా రమివ్వండి. పోలీసులు సమాచారం రహస్య ంగా ఉంచుతారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు బలోపేతం అవుతాయని, పోలీసులు, ప్రజలు పనిచేస్తే నేరాలను నివారించవచ్చని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఏజాజుద్దీన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు వివాహ శుభకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





**చిన్నంబావి మండలం నవంబర్ 16 (ప్రజాజ్యోతి) రిపోర్టర్**

చిన్నంబావి మండల కేంద్రంలోని మియాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బన్నెల గంగమ్మ శ్రీశైలం ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు రాజ్ కుమార్ సంధ్య ల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కొల్లాపూర్ మండలం అంకిరావు పల్లి గ్రామానికి చెందిన జీలకర్ర బొక్కలయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు నాగార్జున్ లావణ్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. కోడేరు మండలం కొండ్రావుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బీమారం ఆంజనేయులు ఆహ్వానం మేరకు వారి బావమరిది బాబు సంధ్య వివాహానికి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన ఎల్లాల నర్సింహా ఆహ్వానం మేరకు వారి కుమారుడు మహేష్ కుమార్ ఆకాంక్ష వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కోడేరు మండలం ముత్తిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంజల్ గౌడ్ గారి సోదరుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ గారి ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందు గార్డెన్స్ లో వారి కుమారుడు శివకుమార్ పల్లవి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డి, ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, గజ్జె ఈదన్న యాదవ్, వడ్డేమాన్ రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## జడ్చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, నవంబర్ 16, ప్రజా జ్యోతి**
జడ్చర్ల పట్టణంలో ఆదివారం లయన్స్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పత్రికాస్వేచ్ఛ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం పట్ల తన ప్రభుత్వం, తన వ్యక్తిగత ధృఢసంకల్పాన్ని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్‌కు శాశ్వత భవన నిర్మాణం అవసరాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే, ముందుగా స్థలం ఖరారు చేస్తే భవన నిర్మాణాన్ని వేగవంతంగా ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్మించబోయే ఆ భవనం ప్రతి జర్నలిస్టుకు, ప్రతీ మీడియా సంస్థకు అనుకూలంగా, ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతామని మరోసారి భరోసానిచ్చారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి. కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఆరోగ్య సహాయానికి ఎమ్మెల్యే ప్రకటించిన మాట ప్రకారం జర్నలిస్టు సురేందర్ కంటి శస్త్రచికిత్స కోసం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు కుటుంబాలకు, మీడియా కార్మికుల సమస్యలపై భవిష్యత్తులోనూ అండగా నిలవాలని కోరారు. జాతీయ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం, జడ్చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి డా. లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరై కార్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమని, భవిష్యత్తులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని శుభకార్యాలు జరగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్ తెలుగు, సంయుక్త కార్యదర్శి మల్లేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సంతోష్ కిరణ్మయి, సీనియర్ జర్నలిస్టులు, మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, ఉమాదేవి, రమేష్, జ్యోతి, లత, చైతన్యతో పాటు సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, ఎంఈఓ మంజులాదేవి, పిట్టల మురళి, నిత్యానందం, బుక్క వెంకటేశం, అల్వాల్ రెడ్డి, డా. పెరుమాళ్ళ శ్రీనివాస్ రెడ్డి, పాలాది రామ్మోహన్, గంట వంశీ చందర్ రెడ్డి, కాల్వ రాంరెడ్డి, నడిమింటి శ్రీనివాసులు, యంబి బాలకృష్ణ, తొలిముడా డైరెక్టర్ శ్రీకాంత్, ఇమ్ము, లక్ష్మీ శంకర్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి,గిరి ప్రసాద్, కృష్ణారావు, ఎం రఘు, ఎస్ రాఘవేందర్ తదితరులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

# కోహినూరు వజ్రం లాంటి మాజీ ఎమ్మెల్యే

### కటికనేని మధుసూదన్ రావు

### కోల్పోయిన కొల్లాపూర్ ప్రాంత ప్రజలు

### దండోరా జిల్లా నాయకులు బోరెల్లి సంగేం



**కొల్లాపూర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండలం నార్లాపూర్ గ్రామంలో 1950లో మధుసూదన్ రావు జన్మించారు. చిన్ననాటి నుంచే బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ తన రాజకీయ ప్రస్థానాన్ని విద్యాభ్యాసము నుంచి ఆర్ఎస్ఎస్ లో పనిచేసి విద్యార్థి దశ నుండి అంచలు అంచెలుగా ఎదిగి ఎమ్మెల్యేగా 1994 టిడిపి నుంచి కొల్లాపూర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామచంద్రరావు పై 33వేల ఓట్ల మెజార్టీతో కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు ఆశీర్వదించారు. కొల్లాపూర్ కోన్ పున్నాయే అన్న కొల్లాపూర్ ను ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేశారు గ్రామాలలో వాటర్ ట్యాంకులు కమ్యూనిటీ హాల్ భవనాలు గుడిసె ఉన్నవారికి ఇండ్లు వాటర్ షెడ్ పథకం కింద వాటర్ చెక్ డాం నిర్మాణాలు పనికి ఆహార పథకం కింద పేద ప్రజలకు బియ్యం పంపిణీ రేషన్ కార్డు లు ఎత్తిపోతల పథకాలు ఎస్సీ కార్పొరేషన్ లోన్లు మహిళా డ్వాక్రా స్కీములు మహిళలకు లోనులు బడుగు బలహీన వర్గాల పేదవారికి కూడు గూడు నీడ గుడ్డ ఉండడానికి ఇల్లు వైద్య విద్య వ్యవసాయం అభివృద్ధి పథంలో ముందుకు నడిపించి అనేక ప్రజా సంక్షేమ పథకాలు ఫలాలను ప్రజలకు అందించిన చరిత్ర కొల్లాపూర్ ఎమ్మెల్యే కటికనేని మధుసూదన్ రావు.మళ్లీ 1999లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు వరుసకు ఆయన బావమరిది జూపల్లి కృష్ణారావు పై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి 5వేల ఓట్లతో ఓటమి చెందారు. 2004 లో ను టిడిపి నుంచి పోటీ చేయగా విమానం గుర్తుపై ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న జూపల్లి కృష్ణారావు పై 3 వేల ఓట్లతో ఓటమి చెందారు.2009లో టిడిపి నుంచి టిక్కెట్ దక్కక పోవడంతో ఎన్నికల్లో పోటీ చేయలేదు 2014లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేయగా 5000 ఓట్లు వచ్చాయి.ఆ తర్వాత మధుసూదన్ రావు హైదరాబాదులో నే ఉన్నారు అనంతరం మళ్లీ జరిగిన ఎన్నికల్లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మద్దతుగా పార్టీ గెలుపు కోసం ప్రచారం చేశారు తర్వాత కొన్ని రోజులు గ్యాప్ కావడంతో ఆయన ఆరోగ్య పరిస్థితిలు బాగా లేనందున ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు అనుకోకుండా కటికనేని మధుసూదన్ రావు మరణ వార్త రావడం విన్న కొల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రజలు మేధావులు ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు కన్నీటికి పర్వతమయ్యారు. మధుసూదన్ రావుకు భార్య రూపకళ కుమార్తె అశ్విత కుమారుడు అభిషేక్ ఉన్నారు. మధుసూదన్ రావు అంత్యక్రియలను తన సొంత గ్రామం నార్లాపూర్ లో నిర్వహించాలని కుటుంబ సభ్యులు మరియు కొల్లాపూర్ నియోజక వర్గ అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకుల అందరి అభిప్రాయం మేరకు సొంత గ్రామం లో అంత్యక్రియలు నిర్వహించారు. హైదరాబాదు నుంచి మధుసూదన్ రావు పార్థివ దేహాన్ని పెద్దకొత్తపల్లి నుంచి కొల్లాపూర్ వరకు డీసీఎం లో ఊరేగిస్తూ కొల్లాపూర్ పట్టణం లోని మినీ స్టేడియంలో రెండు గంటల పాటు అక్కడ పెట్టి రాజకీయ నాయకులు అందరూ కలుసుకొని ఊరేగింపుగా నార్లాపూర్ గ్రామానికి చేరు కొని అంత్యక్రియలు నిర్వహించారు. కొల్లాపూర్ తాలూకాలో కోహినూరు వజ్రం లాగా మెరుపు మెరిసిన ఆయన కొల్లాపూర్ కు లేని లోటుఈ ప్రాంతంలో ఉన్న పల్లెల్లో ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. జూపల్లి కృష్ణారావుకు రాజకీయ గురువుగా కటికనేని మధుసూదన్ రావు వారి ఇద్దరి బంధం మహాభారతంలో శ్రీకృష్ణుడు పాత్ర మధుసూదన్ రావు అర్జునుడు పాత్ర జూపల్లి



కృష్ణారావు బావమరిదిగా కృష్ణార్జునుల యుద్ధం గా కొల్లాపూర్ లో చరిత్రగా నిలిచిన కొల్లాపూర్ మాజీ స్వర్గీయ ఎమ్మెల్యే కటికనేని మధుసూదన్ రావు వాళ్ళ ఇద్దరి కాంపిటీషన్ బావమరిది అన్న పదానికే రూపు రేఖలు తెచ్చిన రూపమే వాళ్లిద్దరూ మాజీ స్వర్గీయ ఎమ్మెల్యే మధుసూదన్ రావు అభిమానుడు నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు బోరెల్లి సంగేం.కొల్లాపూర్ బడుగు బలహీన వర్గాల నేతగా గుర్తింపు ఉన్న మాజీ స్వర్గీయ ఎమ్మెల్యే కటికనేని మధుసూదన్‌రావు వయసు70 డిసెంబర్ 15 మంగళవారం రోజు గుండెపోటుతో మరణించారు. హైదరాబాద్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఆయన ఉదయం కాలు జారి కిందపడ్డారు అపోలో ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మరణ వార్త విన్న కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న మేధావులు రాజకీయ నాయకులు వ్యాపారవేతలు ప్రజలు నాటినుండి నేటి వరకు జీర్ణించుకోలేకపోయారు.

# రాజీ మార్గమే-రాజమార్గం

**-స్పెషల్ లోక్ అదాలత్ కు విశేష స్పందన**
**-940 కేసులు పరిష్కారం**
**-జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్**

నాగర్ కర్నూల్ : నవంబర్ 16(ప్రజా జ్యోతి రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో భారీగా కేసులను పరిష్కారం అయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు.
జిల్లావ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని,వీటి ద్వారా




940 కేసులు పరిష్కారమయ్యాయని,సైబర్ క్రైమ్ 54 కేసుల్లో 9 లక్షలు రిఫండ్ ను బాధితులకు అందజేశారని ఎస్పీ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 940 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 201,పెట్టి కేసులు 328,డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు 358,సైబర్ కేసులు 54 పరిష్కరించడం ద్వారా 8,98,186 రూపాయలు రూపాయలు బాధితులకు అందజేశార న్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ సేవాధికారులకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.